ముఖ్యాంశాలు (ఫ్లైయర్)

# అటల్ పింఛన్ యోజన (ఏపీవై)

| | |
|---|---|
| ఏపీవై లక్ష్యం విభాగాలు | ఏపీవై భారత పౌరుల కోసం రూపొందించబడినది. ముఖ్యంగా అసంఘటిత రంగాల్లో పనిచేస్తూ పింఛను సదుపాయం లేని వారిపై దృష్టి సారించబడింది. ఈ పథకం ఇలాంటి కార్మికులు ఉద్యోగ విరమణ అనంతరం ఆనందంగా జీవించేలా స్వచ్ఛందంగా పొదుపు చేసేందుకు వారిని ప్రోత్సహిస్తుంది. |
| పథకం నిర్వహణ | ఏపీవై జాతీయ పింఛను వ్యవస్థ ద్వారా 'పీఎఫ్ఆర్డీఏ' యాజమాన్యంలో నడిచే భారత ప్రభుత్వ పథకం |
| ప్రవేశ వయస్సు | 18 నుంచి 40 సంవత్సరాలు |
| అర్హత | అసంఘటిత రంగంలో పనిచేసే ఏ భారత పౌరుడైనా |
| చట్టబద్ధమైన సామాజిక భద్రతా పథకాల జాబితా | • ఉద్యోగుల భవిష్య నిధి మరియు ఇతర నిబంధనల చట్టం, 1952<br>• బొగ్గుగనుల భవిష్య నిధి మరియు ఇతర నిబంధనల చట్టం,1948<br>• మత్స్యకారుల భవిష్య నిధిచట్టం,1966<br>• అస్సాం తేయాకు తోటల భవిష్య నిధి మరియు పింఛను నిధి పథకం చట్టం, 1955<br>• జమ్మూ మరియు కాశ్మీర్ ఉద్యోగుల భవిష్య నిధి చట్టం, 1961 |
| ఏపీవై ఖాతా ప్రారంభించుట | సభ్యులు తమ పొదుపు ఖాతా నిర్వహించే బ్యాంకులోనే ఈ ఖాతా ప్రారంభించవచ్చు. |
| నెలవారీ పొదుపు మొత్తం | • 18 ఏళ్ళ వయస్సులో ఖాతాదారుడు చేరినట్లైతే రూ.1000/- పింఛను పొందేందుకు నెలకు రూ. 42/- మరియు రూ. 5000/- పింఛను పొందేందుకు నెలకు రూ. 210/- పొదుపు చేయాలి<br>• నెలవారీ పొదుపు మొత్తాన్ని ఖాతాదారుడి బ్యాంకు పొదుపు ఖాతా నుంచి 'స్వయంచాలక ఖర్చు' పద్ధతిలో నేరుగా కట్టవచ్చు. |
| భారత ప్రభుత్వం ఇచ్చే సహవిరాళం పొందేందుకు అర్హత | ఐదేళ్ల కాలవ్యవధికి సభ్యులు చేసే పొదుపు మొత్తంలో 50% లేదా ఏడాదికి రూ.1000/- ఏది తక్కువైతే అది ప్రభుత్వం చెల్లిస్తుంది. చట్టబద్ధమైన సామాజిక భద్రతా పథకాలు వర్తించనివారు మరియు ఆదాయపు పన్ను పరిధిలోకి రానివారికి మాత్రమే ప్రభుత్వ సహవిరాళం అందుబాటులో ఉంటుంది. |
| ఏపీవై ప్రయోజనాలు | • 60 ఏళ్ళ తర్వాత ఖాతాదారునికీ తరువాత తన జీవిత భాగస్వామికి ఖచ్చితంగా రూ.1000/- నుంచి రూ. 5000/- వరకు కనీస నెలవారీ పింఛను అందించబడుతుంది. నామినీకి మూలనిధి చెల్లింపు సదుపాయం కలదు. |
| ఏపీవై యొక్క ఇతర అంశాలు | • ప్రస్తుతమున్న స్వావలంబన్ పథకంలోని 18-40 ఏళ్ళ మధ్య వయస్కులైన ఖాతాదారులు అభ్యంతరం వ్యక్తం చేయకుంటే ఏపీవైలోకి మార్చబడతారు.<br>• ఖాతాదారులు ఎవరైతే 1 జూన్ 2015 నుంచి 31 డిసెంబర్ 2015 మధ్య కాలంలో పథకంలో చేరతారో వారికి వార్షిక ప్రభుత్వ సహవిరాళం 2015-16 నుంచి 2019-20 వరకు అందుబాటులో ఉంటుంది.<br>• స్వావలంబన్ ఖాతాదారుడు అర్హుడైనట్లయితే ఏపీవై పథకంలోకి వారి అంగీకారంతో మార్చబడుతుంది. అంటే స్వావలంబన్ ఖాతాదారుడు ఎవరైతే ఉన్నారో వారికి ఐదేళ్లపాటు ఏపీవై పథకం క్రింద ప్రభుత్వ సహ విరాళం అందుతుంది. అంటే ఇప్పటికే ఒక ఏడాది ప్రభుత్వ సహ విరాళం పొంది ఉంటే మిగిలిన 4 సంవత్సరాలకు ఈ సదుపాయం వర్తిస్తుంది. స్వావలంబన్ లబ్ధిదారులకు ఏపీవై పథకంలో ప్రభుత్వ సహవిరాళం 2016-17 వరకు అందించబడుతుంది. అర్హులైన వారికి జాతీయ పింఛను పథకం ప్రకారం స్వావలంబన్ పథకం నిబంధనల ప్రకారం వయోపరిమితి మేరకు కొనసాగించబడుతుంది. |

**ఏపీవై యొక్క ఇతర అంశాలు**

- ప్రభుత్వం నిర్దేశించిన పెట్టుబడుల నమూనా ప్రకారం ఏపీవై నిధులు నిర్వహించబడతాయి.
- వ్యక్తిగత ఖాతాదారులు పెట్టుబడులు ఎంచుకునేందుకు లేదా పింఛను నిధులు ఎంచుకునేందుకు ఎలాంటి అవకాశం లేదు.

**అవసరమైన పత్రాలు**

క్రింది అంశాలతో కూడిన ఒకే దరఖాస్తు ఫారం సరిపోతుంది.

- ఏపీవై దరఖాస్తు
- స్వీయ ధ్రువీకరణ

**ఏపివై లో నిర్ణీత నెలవారీ పింఛనుకై పొదుపు వాయిదాల సూచిక**

| ప్రవేశ వయస్సు | పొదుపు చేసే కాలం (సంవత్సరాల్లో) | నెలవారీ పింఛను రూ.1000 | నెలవారీ పింఛను రూ.2000 | నెలవారీ పింఛను రూ.3000 | నెలవారీ పింఛను రూ.4000 | నెలవారీ పింఛను రూ.5000 |
|---|---|---|---|---|---|---|
| 18 | 42 | 42 | 84 | 126 | 168 | 210 |
| 19 | 41 | 46 | 92 | 138 | 183 | 228 |
| 20 | 40 | 50 | 100 | 150 | 198 | 248 |
| 21 | 39 | 54 | 108 | 162 | 215 | 269 |
| 22 | 38 | 59 | 117 | 177 | 234 | 292 |
| 23 | 37 | 64 | 127 | 192 | 254 | 318 |
| 24 | 36 | 70 | 139 | 208 | 277 | 346 |
| 25 | 35 | 76 | 151 | 226 | 301 | 376 |
| 26 | 34 | 82 | 164 | 246 | 327 | 409 |
| 27 | 33 | 90 | 178 | 268 | 356 | 446 |
| 28 | 32 | 97 | 194 | 292 | 388 | 485 |
| 29 | 31 | 106 | 212 | 318 | 423 | 529 |
| 30 | 30 | 116 | 231 | 347 | 462 | 577 |
| 31 | 29 | 126 | 252 | 379 | 504 | 630 |
| 32 | 28 | 138 | 276 | 414 | 551 | 689 |
| 33 | 27 | 151 | 302 | 453 | 602 | 752 |
| 34 | 26 | 165 | 330 | 495 | 659 | 824 |
| 35 | 25 | 181 | 362 | 543 | 722 | 902 |
| 36 | 24 | 198 | 396 | 594 | 792 | 990 |
| 37 | 23 | 218 | 436 | 654 | 870 | 1,087 |
| 38 | 22 | 240 | 480 | 720 | 957 | 1,196 |
| 39 | 21 | 264 | 528 | 792 | 1,054 | 1,318 |
| 40 | 20 | 291 | 582 | 873 | 1,164 | 1,454 |